# CLCI BIBLE COLLEGE
Christianpet - NIDUBROLU

# 10గోత్రాల ఇశ్రాయేలు రాజులు(Rulers of Israel)

Bible Lesson No - 12 | బైబిల్ పాఠము -12

| పేరు | ఏలిన కాలము | క్రియలు | వాక్యభాగము | పరిపాలనలో జరిగిన ముఖ్యమైన సంఘటనలు |
|---|---|---|---|---|
| యరోబాము-1 | 22 సంౣలు | చెడుతనము | 1రాజు 12:1-14:20 | ఇతడు రెండు బంగారపు దూడలు చేసి అవి యెహోవా వాహనములని చెప్పి 10 గోత్రములను చెడుతనములోనికి నడిపించినాడు. యెరూషలేమునకు ఇశ్రాయేలు దేశపువారు పండుగలకు వెళ్ళకుండా దాను-బేతేలు నందు నూతన పూజా పద్ధతులను స్థాపించెను. తరచుగా యూదా దేశమువారికి ఇశ్రాయేలు దేశమువారికి యుద్ధములు జరిగెడివి. |
| నాదాబు | 2 సంౣలు | కీడు | 1 రాజు 15:25-27 | " " |
| బయోషా | 24 సంౣలు | చెడుతనము | 1 రాజు 15:25-27 | " " |
| ఏలా | 2 సంౣలు | చెడుతనము | 1 రాజు 16:8-10 | ---------------------------------- ------------------------------ |
| జిమ్రి | 7 దినములు | చెడుతనము | 1 రాజు 16:11-20 | ---------------------------------- ------------------------------ |
| ఒమ్రి | 12 సంౣలు | చెడుతనము | 1 రాజు 16:22-29 | షోమ్రోను పట్టణమును కట్టించినాడు. తరువాత అది రాజధాని అయ్యెను. తదుపరి అది సమరయ అని పిలువబడెను. |
| ఆహాబు | 22 సంౣలు | ఎక్కువ చెడుతనము | 1రాజు16:28-22:41 | ఆహాబు అన్యదేశపు దేవత అయిన బయలు పూజను దేశీయ పూజగా స్థాపించినాడు. ఏలియా దేవుని పక్షమును నిలిచెను. సిరియా (ఆరాము) వారితో యుద్ధములు చేసెను. |
| అహజ్యా | 2 సంౣలు | చెడుతనము | 1 రాజు 22:51---- | 2 రాజు 1:18------------------------- ------------------------------ |
| యెహోరాము | 12 సంౣలు | తక్కువ చెడుతనము | 2 రాజు 1:17<br>2 రాజు 3:1-8:15 | మోయాబీయులు తిరుగుబాటు చేసిరి. షోమ్రోను సిరియా వారిచేత ముట్టడి వేయబడెను. ఎలీషా, రాజుకు యుద్ధములలో సలహాలు ఇచ్చెను. ప్రవక్తల ఆశ్రమమును నిర్వహించెను. సిరియావారు తరచుగా బాధించి నలుదిశలకు వారిని బానిసలుగా చెరగొని పోయెడివారు. |
| యెహు | 28 సంౣలు | తక్కువ చెడుతనము | 2 రాజు 9:1-10:36 | ఆహాబు సంతతివారందరిని, బయలు పూజారులందరిని చంపెను. గాని యరోబాము స్థాపించిన దూడ పూజను అనుసరించెను. ఇశ్రాయేలు దేశము చాలా మట్టుకు సిరియనుల (ఆరామీయులు) పాలైనది. |
| యెహోయాహాజు | 17 సంౣలు | చెడుతనము | 2 రాజు 13:1-9 | ప్రజలు ఆరామీయులుచేత బాధింపబడిరి. గాని దేవుడు వారి యెడల దయ చూపించి సహాయము చేయగా కొంత నెమ్మది కలిగెను. |
| యెహోయషు | 16 సంౣలు | చెడుతనము | 2 రాజు 13:1-9 | ఆరామీయులను మూడుసార్లు జయించెను. ఆమోసు ప్రవక్త ప్రవచించెను. |
| యరోబాము-2 | 41 సంౣలు | చెడుతనము | 2 రాజు 14:23-29 | దేశమును చాలా అభివృద్ధి చేసి రాజ్యమును స్థిరపరచెను. శత్రువులమీద జయముపొంది మరల ఎప్పటివలె సరిహద్దును ఏర్పరచెను. ఆమోసు ప్రవక్త ప్రవచించెను. |
| జెకర్యా | 6 నెలలు | చెడుతనము | 2 రాజు 15:8-9 | అతడు చంపబడెను. ప్రవక్త - హోషేయ |
| షల్లూము | 1 నెల | చెడుతనము | 2 రాజు 15:10-15 | ------------------------------------ ప్రవక్త - హోషేయ |
| మెనహేము | 10 సంౣలు | చెడుతనము | 2 రాజు 15:16-20 | అష్షూరీయులు ఇశ్రాయేలు దేశముపై దండెత్తగా ఈ రాజు వారికి కప్పము చెల్లించినందున వారు తిరిగి వెళ్ళిరి. ప్రవక్త - హోషేయ |
| పెకహ్యా | 2 సంౣలు | చెడుతనము | 2 రాజు 15:21-26 | ---------------------------------------- ప్రవక్త - హోషేయ |
| పెకహు | 20 సంౣలు | చెడుతనము | 2 రాజు 15:27-31 | అష్షూరీయులు మరల దండెత్తి ఆ దేశములోని అనేక గ్రామాలు పాడుచేసి అనేక మందిని ఖైదీలుగా తీసికొనిపోయిరి. ప్రవక్త - హోషేయ |
| హోషేయ | 9 సంౣలు | చెడుతనము | 2 రాజు 17:1-6 | ఇశ్రాయేలు దేశపువారందరు అష్షూరీయులుచే నానా దేశములకు చెదరగొట్టబడిరి. |
| | | | | **అష్షూరీయులచే ఇశ్రాయేలు దేశపువారు చెదరగొట్టబడుట ---- క్రీ.పూ 722**<br>ఈ పది గోత్రములవారు ఎప్పుడును తమ దేశమునకు తిరిగి రాలేదు. ప్రపంచమంతటిలో వ్యాపింపబడిరి. తదుపరి చేయబడిన ఇశ్రాయేలు దేశములో అష్షూరీయులచేత ఓడింపబడిన ఇతర జాతులవారు వచ్చి నివాసము చేసిరి. ఈ విధముగా వారు శేషించిన ఇశ్రాయేలు దేశపువారిని వివాహమాడగా అక్కడ మిశ్రిత జనాంగము ఉద్భవించెను. వారే సమరయులు. |

**Israel taken captive by Assyria, never to return**

Prepared by Rev. Jyothi Benjamin